క్లుప్తంగా

ప్రయివేట్ బడులపై నిఘా ఉంచాలి



బాన్సువాడ: ప్రయివేటు బడుల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయించకుండా అధికారులు నిఘా ఉంచాలని పీడీఎస్‌యూ, టీఎస్‌పీ, జీవీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం పట్టణంలోని ఎంఆర్‌సీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ.. ప్రయివేటు బడుల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం మోపుతున్నారని అన్నారు. నాయకులు బాల్‌రాజ్, శ్రీకాంత్, వినోద్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్య



భిక్కనూరు: ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్య లభిస్తోందని రామాయంపేట జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గూడురి మల్లేషం అన్నారు. భిక్కనూరులో గురువారం ఆయన పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కలిసి, ప్రభుత్వ కళాశాలలో చేరాలని సూచించారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను వివరించారు. అధ్యాపకులు జంగం భాలప్రకాశ్, బాబురావు, బాలగౌడ్,స్వామిలు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



కామారెడ్డి టౌన్: న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డికి కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో గురువారం అన్ని జిల్లాల అధ్యక్షులతో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈమేరకు వినతిపత్రం అందజేశారు. న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ రూ. 6లక్షల నుంచి రూ. 20లక్షల వరకు పెంచాలని, హెల్త్ కార్డుల పరిమితి రూ. 2లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. తదితర సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.

యోగాపై అవగాహన సదస్సు



దోమకొండ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం యోగాపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆయుర్వేద వైద్యురాలు కీర్తన తెలిపారు. పిల్లల తల్లిదండ్రులకు, గర్భవతులకు, ఆశా కార్యకర్తలకు యోగాసనాల గురించి వివరించారు. అనంతరం వైద్యురాలు మాట్లాడుతూ.. ప్రతి మనిషికి యోగా తప్పనిసరిగా తెలవాలని, యోగా వలన కలిగే లాభాలను వివరించారు. పారామెడికల్ సిబ్బంది శ్రీనివాస్, ప్రసాద్, యోగా గురువు కృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యశిబిరం తనిఖీ



బాన్సువాడ రూరల్: మండలంలోని బుడిమి గ్రామంలో టీబీ వైద్యశిబిరాన్ని గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య తనిఖీ చేశారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారన్నారు. టీబీకి 6 నెలల్లో చికిత్సద్వారా నయం చేయవచ్చన్నారు. సీహెచ్‌వో దయానంద్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ రవీందర్‌నాయక్ అన్నారు. పట్టణంలో గురువారం రాత్రి పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

బిల్లులు రాక.. పనులు సాగక..

- సింగితం వాగుపై అర్ధంతరంగా నిలిచిన వంతెన నిర్మాణం
- ఇబ్బందుల్లో రైతులు
- పట్టించుకోని అధికారులు



సింగితం వాగుపైన అసంపూర్తిగా నిలిచిన వంతెన పనులు

నిజాంసాగర్(జుక్కల్): అసంపూర్తి పనులతో ప్రజలు, రైతులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మహమ్మద్‌నగర్ మండలం సింగితం గ్రామ శివారులోని వాగుపైన చేపట్టిన వంతెన పనులకు బిల్లులు రాకపోవడంతో అర్ధంతరంగా నిలిచిన పనులతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

2023లో ప్రారంభం..

సింగితం గ్రామ శివారులోని వాగుపైన వంతెన నిర్మాణానికి 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ కింది రూ. 4.8 కోట్లు మంజూరు చేసింది. దీంతో వంతెన నిర్మాణ పనులకు కాంట్రాక్టర్ శ్రీకారం చుట్టారు. అయితే వాగు దాటి వెళ్లితేనే 460 ఎకరాల ఆయకట్టు ప్రాంత భూములు పంటల సాగులోకి వస్తాయి. వంతెన నిర్మాణ పనులు చేపడుతుండటంతో రెండేళ్లల్లో వరద నీటి కష్టాలు తప్పుతాయని రైతులు ఆనందపడ్డారు. కానీ పనులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఒక్క బిల్లు రాలేదు. ఇప్పటి వరకు దాదాపు రూ. 2.5 కోట్ల వరకు పనులు చేపట్టారు. వంతెన నిర్మాణ పనులు ప్రారంభించి మూడేళ్లు కావస్తున్నా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేశారు. ఏడాదిన్నర కాలంగా వంతెన నిర్మాణ పనులు అర్ధంతరంగానే ఉన్నాయి.

వరద కష్టాలు..

నాల్గు రోజుల కిందట కురిసిన వర్షాలకు సింగితం వాగులో వరద నీటి ప్రవాహం నెలకొంది. వాగుపైన వంతెన పనులు మధ్యలో నిలువడంతో వాగు ప్రవహిస్తోంది. వర్షాకాలానికి ముందుగానే సింగితం వాగు ప్రవహించడంతో వాగు అవతల ఉన్న పంట భూముల్లో వానాకాలం పంటల సాగు కష్టామే అని అన్నదాతలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించి పనులు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

బిల్లుల కోసం పంపించాం

సింగితం వాగుపై వంతెన పనులకు సంబంధించిన బిల్లుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించాం. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడం లేదు. ప్రభుత్వం నుంచి బిల్లులు రావాల్సి ఉంది.

– మధుబాబు, పంచాయతీరాజ్ డీఈఈ

నేటి చిత్రం

చెత్తను తొలగించరూ..

మాచారెడ్డి: మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. తద్వారా దోమలు స్వైర విహారం చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలి.

– జనపాల శ్రీకాంత్, గజ్యానాయక్ తండా చౌరస్తా



మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200 | ఎల్లారెడ్డి : 97053 46576 | బాన్సువాడ : 94402 11363 | జుక్కల్ : 97053 46578

మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు



మత్స్యకారుల వృత్తినైపుణ్య పరీక్షల్లో పాల్గొన్న మత్స్యకారులు, అధికారులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో గురువారం మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలను జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 56 మందికి వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈత కొట్టడం, వల విసరడం, పాండ్రి వల లాగడం తదితర మెలకువలు సూచించారు. అనంతరం జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి మత్స్య సంపద యువజన పథకంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మత్స్యకారులు సంఘాలుగా ఏర్పడిన తర్వాత జనరల్ బాడీ తీర్మానాలు, కార్యవర్గ సమావేశాలు, ఆడిట్ చేయించుకోవాలని సూచించారు. జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బట్టు విఠల్, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, రాధిక, శ్వేత, అక్తర్ మోయినోద్దిన్, బెస్త సాయిలు, మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్, పోతాయిపల్లి అధ్యక్షుడు సంద బాలయ్య, మత్స్యకారులు పాల్గొన్నారు.

పోల్ ట్యాక్సు చెల్లించాలి



ఎల్లారెడ్డి: కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్‌నెట్ ప్రొవైడర్లు పోల్ ట్యాక్సును చెల్లించాలని విద్యుత్ శాఖ డీఈ విజయసారథి అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని డీఈ కార్యాలయంలో గురువారం ఆయన కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్‌నెట్ ప్రొవైడర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ.. పట్టణంలో ప్రతి పోల్‌కు 20 రూపాయలు, గ్రామీణ ప్రాంతాలలో పోల్‌కు 15 రూపాయల చొప్పున చెల్లించాలని అన్నారు. విద్యుత్ స్తంభాలకు అడ్డదిడ్డంగా ఉన్న వైర్లను సరిచేయాలని సూచించారు. ఏడీఈలు మల్లేషం, నాగేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులున్నారు.

గోశాలలను ఏర్పాటు చేయాలి



కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

కామారెడ్డి అర్బన్: రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో గోశాలలను ఏర్పాటు చేయాలని, చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధ శాలలను తక్షణమే మూసివేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిత్యానందం, బొల్లిరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు సామల గంగారెడ్డి, నగర సహకార్యదర్శి విశ్వం గుప్తా, బజరంగ్ దళ్ నగర సంయోజక్ రాజేష్, ప్రతినిధులు భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.



రాజంపేటలో..

గోవులను తరలించకుండా చర్యలు తీసుకోవాలి

రాజంపేట: మండలం కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించకుండా చర్యలు తీసుకోవాలని రాజంపేట హిందూ ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం డిప్యూటీ తహసీల్దార్ సంతోషికి, ఏఎస్సై సంజీవ్‌లకు వినతిపత్రం అందజేశారు. మండలంలో గోమాంసం విక్రయాలు జగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు పిట్ల శ్రీను, గుర్రాల రాము,నరేష్, మహేష్, భాస్కర్, నవీన్ లు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



కొండాపూర్‌లో మొక్కను నాటిన అదనపు కలెక్టర్ విక్టర్, అధికారులు



పట్టణంలో మొక్కకు నీరు పోస్తున్న అడిషనల్ కలెక్టర్ చందర్‌నాయక్



బాన్సువాడ కోర్టులో మొక్కలు నాటుతున్న జడ్జి భార్గవి

సాక్షి నెట్‌వర్క్: మొక్కల సంరక్షణతోనే పర్యావరణాన్ని రక్షించవచ్చని వక్తలు అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షణ చేపట్టాలని సూచించారు. కామారెడ్డి జిల్లావ్యాప్తంగా గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటి, నీటిని పోశారు. బాన్సువాడ కోర్టు ఆవరణలో జడ్జి భార్గవి మొక్క నాటి, మాట్లాడారు. మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమో వాటిని కాపాడాల్సిన బాధ్యత కూడా అంతే ముఖ్యమని అన్నారు. బిచ్కుంద కోర్టులో న్యాయమూర్తి వినిల్ కుమార్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. పర్యావరణం, ప్రకృతిని కాపాడుకోవడానికి, నాటిన మొక్కలు రక్షించడానికి ప్రతి ఒక్కరు మొక్కను దత్తత తీసుకొని పెంచడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. మానవ మనుగడ సాగాలంటే చెట్లు ఉండాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



బిచ్కుంద కోర్టులో మొక్కకు నీరు పోస్తున్న జడ్జి వినిల్ కుమార్



నస్రుల్లాబాద్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో సూర్యకాంత్



శేర్‌ఖాన్‌పల్లిలో..



భిక్కనూరులోని తెయూ సౌత్‌క్యాంపస్‌లో..



ఎల్లారెడ్డిలో..



సోమేశ్వర్ గ్రామంలో..



కామారెడ్డి పట్టణంలో..

నిరుపేదల కోసమే ఇందిరమ్మ ఇళ్ల పథకం



జంగంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న నాయకులు

భిక్కనూరు: ఇళ్లులేని పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం గురువారం స్థానిక నాయకులు భూమిపూజ చేశారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సార్గ నరేష్‌మూర్తి, మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాడి రవీందర్, చెన్న బాలయ్య, సీహెచ్ నర్సింలు, స్వామి పంచాయతీ కార్యదర్శి గడిసె బాబులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ నమోదుపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న హౌసింగ్ డీఈ సుభాష్

ఆన్‌లైన్ నమోదుపై అవగాహన

ఎల్లారెడ్డి: ఇందిరమ్మ ఇళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంపై సిబ్బందికి హౌసింగ్ డీఈ సుభాష్ గురువారం పట్టణంలో అవగాహన కల్పించారు. ఇళ్ల నిర్మాణ పనులు, మార్కింగ్ వివరాలు, వాటి ఫోటోలను అప్‌లోడ్ చేసే ప్రక్రియకు సంబంధించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఎంఈవో అమర్‌సింగ్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మండలంలో 20 ప్రభుత్వ బడులకు గాను 6,157 పాఠ్యపుస్తకాలు వచ్చాయన్నారు. వాటిని పాఠశాలల వారీగా ఆయా ప్రధానోపాధ్యాయులకు అందజేశామని ఎంఈవో తెలిపారు. కాంప్లెక్స్ హెచ్ఎం మదుసూధన్‌రాజ్, పీఎస్ హెచ్ఎం వెంకటరమణ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపల్లిలో వైద్య శిబిరం



రాజంపేట: మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించినట్లు క్యాంప్ అధికారి వినయ్ తెలిపారు. గ్రామంలో పలు వ్యాధులకు గురైన రోగుల నుంచి రక్త పరీక్షలు నిర్వహించి, కావాల్సిన మందులు ఉచితంగా అందజేశామన్నారు. సూపర్‌వైజర్ సరస్వతి, గ్రామ సెక్రెటరీ చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మద్నూర్(జుక్కల్): బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి తండ్రి ఈర్వంత్‌రావ్‌పటేల్(75) మృతి చెందడంతో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు.

ఎల్లారెడ్డి ఏఎంసీ స్టడీటూర్



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం స్టడీ టూర్‌కు తరలివెళ్లారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోని అభివృద్ధి పథంలో నడుస్తున్న మార్కెట్ కమిటీలను సందర్శించి, వాటి గురించి తెలుసుకోనున్నట్లు కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. ఏఎంసీ వైస్ చెర్మన్ రాజు, డైరెక్టర్లు తదితరులున్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పర్మళ్ల గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు కంటి వైద్య నిపుణుడు హరికిషన్‌రావు కంటి పరీక్షలు చేశారు. ఆర్‌బీఎస్‌కే వైద్యురాలు నిఖత్, ఫార్మసిస్టు ఉమా, ఏఎన్ఎం సునిత, అంగన్‌వాడీ టీచర్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి

ఎల్లారెడ్డిరూరల్: ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వమే లబ్ధిదారులకు నిర్మించి ఇవ్వాలని బీఎస్పీ నాయకులు గురువారం అన్నారు. పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో ఇళ్లు నిర్మించడం పేదలకు కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం స్పందించి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని వారు కోరారు. నాయకులు సాయిబాబా, ప్రభు, సాయిలు తదితరులున్నారు.

ఆస్పత్రిలో శ్రమదానం



భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో గురువారం శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రి ఆవరణలోని చెత్తాచెదారాన్ని సిబ్బంది తొలగించారు. వైద్యురాలు యెమిమా, దివ్య, ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ, సూపర్‌వైజర్లు సువర్ణ, రాజమణి, ఫార్మసీ ఆఫీసర్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, హెల్త్ అసిస్టెంట్ సతీష్ ఉన్నారు.